RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, మే 17, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 34 | పేజీలు: 8 | వెల : రూ.1



భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలం నాటి రాగి ఫలకాలు.."ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం":మోదీ

# బండి భగీరథ్ సరెండర్



**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**రోజంతా ఉత్కంఠ తర్వాత పోలీసుల ఎదుట హాజరు**

**లుకౌట్ నోటీసులు, ఐదు బృందాలతో గాలింపు**

**చర్లపల్లి జైలుకు తరలింపు.. స్టేషన్ వద్ద భారీ బందోబస్తు**

**బాధితురాలి వాంగ్మూలం నమోదు..**

**14 మంది యూట్యూబర్లపై కేసులు**

**"చట్టంపై గౌరవంతోనే కుమారుడిని అప్పగించా" : బండి సంజయ్**

హైదరాబాద్ : పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌ను శనివారం రాత్రి పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం అతడిని చర్లపల్లి జైలుకు తరలించారు. హైకోర్టులో ముందస్తు బెయిల్, అరెస్టు నుంచి రక్షణకు ఉపశమనం లభించకపోవడంతో ఉదయం నుంచే కేసులో వేగంగా పరిణామాలు మారాయి. పోలీసులు ఉదయం నుంచే భగీరథ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హైదరాబాద్, కరీంనగర్‌లలో ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు నిర్వహించారు. విదేశాలకు పారిపోయే అవకాశముందనే అనుమానంతో లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. బంజారాహిల్స్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నివాసంలో కూడా తనిఖీలు నిర్వహించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే అక్కడ భగీరథ్ లభించకపోవడంతో పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. పోక్సో కేసు నమోదైన తర్వాత నుంచి భగీరథ్ ఫోన్ స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో పోలీసులు కాల్‌డేటా రికార్డులను విశ్లేషించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లోని అతని స్నేహితుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. మరో ప్రత్యేక బృందం కరీంనగర్‌లోని అతని ఇంటితో పాటు బంధువులు, స్నేహితుల నివాసాల వద్ద గాలింపు నిర్వహించింది.

ఇదే సమయంలో భగీరథ్ లొంగిపోతాడనే ప్రచారం జోరుగా సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేయడంతో ఎక్కడైనా హాజరయ్యే అవకాశముందని పోలీసులు భావించారు. ఈ క్రమంలోనే రాత్రి సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించినట్లు ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే భగీరథ్‌ను అప్పా జంక్షన్ సమీపంలో అదుపులోకి తీసుకున్నామని పోలీసులు ప్రకటించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో నాలుగు కార్లలో ఇద్దరు న్యాయవాదులతో కలిసి భగీరథ్ పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. స్టేషన్ వద్ద ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భగీరథ్ తరపు న్యాయవాదులు ముందుగానే స్టేషన్‌కు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు ఏర్పాటు చేసి అదనపు బలగాలను మోహరించారు. అరెస్టు అనంతరం భగీరథ్‌కు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మేడ్చల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు అతడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసులో భాగంగా బాధితురాలిని శనివారం మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లి న్యాయమూర్తి ఎదుట బీఎన్ఎస్ సెక్షన్ 183 ప్రకారం వాంగ్మూలం నమోదు చేశారు. పోక్సో కేసుల్లో ఈ ప్రక్రియ అత్యంత కీలకంగా పరిగణించబడుతుంది. వీడియో రికార్డింగ్‌తో ఈ వాంగ్మూలాన్ని భద్రపరిచారు. బాధితురాలి తల్లి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేశారు. ఇక మైనర్ బాధితురాలిపై సోషల్‌మీడియాలో

(మిగతా 2వ పేజీలో)

# మోదీ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలు

పెట్రో ధరల పెంపుపై సీఎం రేవంత్ ఆగ్రహం

ఎన్నికల ముందు హామీలు.. తర్వాత ధరల భారం

లీటరుకు రూ.3 పెంపుతో సామాన్యులపై మోత

ఇరాన్ యుద్ధాన్ని సాకుగా చూపుతున్న కేంద్రం

రవాణా, నిత్యావసరాల ధరలపై తీవ్ర ప్రభావం

ఆత్మనిర్భర్ నినాదం విఫలమైందన్న రేవంత్

రైతులు, యువతకు కేంద్రం ఇచ్చిన హామీలు గాలిలోనే

పెట్రో, డీజిల్ ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలి



హైదరాబాద్: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశాన్ని తీవ్ర అస్థిరత వైపు నెడుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నిర్ణయం సామాన్య ప్రజలపై మరింత భారం మోపేదిగా మారిందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ముందు ఇంధన ధరలను పెంచబోమని పదేపదే హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే లీటరుకు రూ.3 చొప్పున పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న ఉద్రిక్త పరిస్థితులను సాకుగా చూపుతూ

(మిగతా 2వ పేజీలో)

## వడగాల్పులకు 3,000 కోళ్లు బలి.. పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి



తెలంగాణలో 44.5 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు వనపర్తి జిల్లాలో వేల కోళ్లు మృత్యువాత

రానున్న మూడు రోజులు ఎండలు మరింత పెరిగే అవకాశం

అండమాన్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: ప్రధాని మోదీకి కవిత లేఖ

ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ

కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్

కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం

హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ

నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి




## ఐపీఎస్ అధికారి భార్య హత్యకేసు.. నేపాల్‌కు పారిపోయిన కల్పన, ఆమె ప్రియుడు!

విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి

ప్రియుడి ప్లాన్‌ను పక్కాగా అమలు చేసిన పనిమనిషి కల్పన

కల్పనతోపాటు సూత్రధారి వికాస్ కూడా నేపాల్‌కు పరార్

ముఠాలోని సునీల్ అనే వ్యక్తిని ముంబైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



# పేదలకే దగ్గరగా ఇందిరమ్మ ఇళ్లు

పట్టణ నివాస ప్రాంతాల సమీపంలోనే నిర్మాణం

రెండో విడతలో భారీ వెసులుబాట్లు

పై అంతస్తు నిర్మాణాలకు కూడా అవకాశం

మీడియా ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్: పట్టణ ప్రాంతాల్లో పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత 25 రోజులుగా జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి పథకాల అమలుపై వచ్చిన సూచనలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు 38 వేల ఇళ్లను కేటాయించగా, వాటిలో 16 వేల ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని శాస్త్రీయ సర్వేలో గుర్తించామని చెప్పారు. ముఖ్యంగా నగరానికి దూరంగా కేటాయించిన ఇళ్లలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే ఇకపై పేదలకు ఉపాధి, జీవనావకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇళ్లను కేటాయిస్తామని తెలిపారు. జూన్ 2 నుంచి ప్రారంభమయ్యే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనేక వెసులుబాట్లు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. తక్కువ స్థలాల్లో నివసించే ఉమ్మడి కుటుంబాలకు పై అంతస్తు రూపంలో ఇళ్లు నిర్మించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా స్లాబ్ దశలో ఆగిపోయిన ఇళ్లను

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత 'ఎస్ఐఆర్'

**జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ**

జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ

ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు

జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల

జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ

అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా

## వాహనదారులకు షాక్.. మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు

కేజీ సీఎన్‌జీపై రూ.1 పెంపు

2 రోజుల్లో రెండోసారి పెరిగిన ధరలు

మొత్తంగా రూ.3 అదనపు భారం

ఢిల్లీలో కేజీ ధర రూ.80.09



వాయిస్ ఆఫ్ ప్రజలు

ఆదివారం, మే 17, 2026

# మోదీ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలు



కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా ఇరాన్--ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితిని కారణంగా చూపి ఇంధన ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరిచే చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధ్యతరగతి, పేద ప్రజలపై ఈ నిర్ణయం మరింత ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం నిత్యావసర సరుకుల ధరలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పదేళ్లుగా ప్రచారం చేస్తున్న 'ఆత్మనిర్భర్ భారత్' నినాదం వాస్తవ ఫలితాలు ఇవ్వలేదని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ పేరుతో ప్రజలకు ఆశలు చూపినా, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదని ఆయన ఆరోపించారు.దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతోందని కేంద్రం చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రూపాయి విలువ గత పదేళ్లుగా క్షీణిస్తూనే ఉందని, ఇప్పుడు అది మరింత ఆందోళనకర స్థాయికి చేరిందన్నారు. భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని కేంద్రం గొప్పలు చెప్పుకుంటూ, మరోవైపు ప్రజలపై ధరల భారాలు మోపడం ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికల సమయంలో ధరలు పెంచబోమని కేంద్ర నాయకులు ప్రజలకు భరోసా ఇచ్చారని సీఎం గుర్తుచేశారు. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేయడమేనన్నారు. కేవలం ఎన్నికల్లో లాభం పొందడానికే హామీలు ఇచ్చి, తర్వాత వాటిని విస్మరించడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ శైలిగా మారిందని విమర్శించారు. పెట్రో ధరల పెంపు ప్రభావం దేశవ్యాప్తంగా అన్ని రంగాలపై పడుతుందని సీఎం హెచ్చరించారు. రవాణా రంగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, సరుకు రవాణా వ్యవస్థలన్నింటిపై అదనపు భారాలు పడతాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆర్థిక స్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందన్నారు. సామాన్యుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత 'ఎస్ఐఆర్'


**జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ**

**జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ**

**ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు.. జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల**

**జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ**

**అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా**



హైదరాబాద్: తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్‌నాలెడ్జ్‌మెంట్ కింద ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం ఒశీ-వతీం.వఎఱ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు.

# ఐపీఎస్ అధికారి భార్య హత్యకేసు.. నేపాల్‌కు పారిపోయిన కల్పన, ఆమె ప్రియుడు!

**విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి**

**ప్రియుడి ప్లాన్‌ను పక్కాగా అమలు చేసిన పనిమనిషి కల్పన**

**కల్పనతోపాటు సూత్రధారి వికాస్ కూడా నేపాల్‌కు పరార్**

**పక్కా ప్లాన్‌తో దోపిడీకి పాల్పడిన 9 మంది సభ్యుల నేపాలీ ముఠా**

**ముఠాలోని సునీల్ అనే వ్యక్తిని ముంబైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు**



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్‌రంజన్‌రే భార్య తనూజ హత్య కేసులో దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన పనిమనిషి కల్పన, ఆమె బాయ్‌ఫ్రెండ్, దోపిడీ సూత్రధారి అయిన వికాస్ నేపాల్‌కు పారిపోయినట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. మరోవైపు, ఈ ముఠాలోని సునీల్ అనే కీలక వ్యక్తిని ముంబైలో అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు తరలించి విచారిస్తున్నారు.

**పక్కా పథకంతో దోపిడీ**

పోలీసుల దర్యాప్తు ప్రకారం ఈ హత్య, దోపిడీ వెనుక పక్కా ప్రణాళిక ఉంది. నేపాల్‌కు చెందిన కల్పన, పుణెలో వికాస్‌తో పరిచయం పెంచుకుంది. 8 నెలల క్రితం హైదరాబాద్‌లోని వినయ్‌రంజన్‌రే ఇంట్లో పనికి కుదిరిన ఆమె యజమానుల నమ్మకాన్ని చూరగొంది. ఇదే అదునుగా వికాస్ దోపిడీకి పథకం వేశాడు. పుణె, ముంబై, బెంగళూరుల నుంచి 8 మంది నేపాలీ యువకులను హైదరాబాద్‌కు రప్పించాడు. ఒకరికొకరు పరిచయం లేని వీరంతా హైదరాబాద్ వచ్చాక ముఠాగా ఏర్పడి, ప్రశాసన్‌నగర్ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు.

**కాజీపేటలో ఆధారాలు ధ్వంసం**

దోపిడీ అనంతరం నిందితులంతా ఆటోలో నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుని, తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో కాజీపేట వరకు ప్రయాణించారు. అక్కడ ఆధారాలు దొరక్కుండా తమ సెల్‌ఫోన్లను పగలగొట్టారు. దోచుకున్న సొత్తును పంచుకుని, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు పలు రైళ్లు ఎక్కిదిగారు. ఆ తర్వాత తలోదిక్కుకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో, ముఠా సభ్యుడైన సునీల్ ముంబైలో తన భార్యతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులకు చిక్కాడు. మరోవైపు, దోపిడీ విజయవంతమైందని తెలియగానే పుణెలో ఉన్న వికాస్ నేపాల్‌కు పారిపోయినట్లు సమాచారం. కల్పనతో పాటు మిగతా నిందితుల కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. సునీల్ విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలం నాటి రాగి ఫలకాలు.."ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం":మోదీ

**11వ శతాబ్ది నాటి చోళుల రాగి ఫలకాలు భారత్‌కు రాక**

**నెదర్లాండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ**

**రాజరాజ చోళుడు, రాజేంద్ర చోళుడి కాలం నాటివిగా గుర్తింపు**

**ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణమన్న ప్రధాని మోదీ**

**1862 నుంచి లైడెన్ యూనివర్సిటీ వద్ద ఉన్న ఫలకాలు**



భారత చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి అమూల్యమైన రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి తిరిగి స్వదేశానికి రానున్నాయి. నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో నిన్న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలకాలను భారత్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్ హాజరయ్యారు. ఈ రాగి ఫలకాల సెట్‌లో 21 పెద్దవి, 3 చిన్న ఫలకాలు ఉన్నాయి. వీటిపై సంస్కృతం, తమిళ భాషల్లో శాసనాలు ఉన్నాయి. తన తండ్రి రాజరాజ చోళుడు ఇచ్చిన వాగ్దానాన్ని కుమారుడైన రాజేంద్ర చోళుడు అధికారికంగా నెరవేర్చిన చారిత్రక ఘట్టాన్ని ఇవి వివరిస్తాయి. నాగపట్నంలోని బౌద్ధ విహారానికి అనైమంగళం గ్రామ ఆదాయాన్ని కేటాయించినట్లు ఈ ఫలకాలలో పొందుపరిచారు. చోళుల వైభవాన్ని, పరిపాలనా దక్షతను ఈ శాసనాలు తెలియజేస్తాయి. దాదాపు 1862 నుంచి ఈ ఫలకాలు నెదర్లాండ్స్‌లోని లైడెన్ యూనివర్సిటీ ఆధీనంలో ఉన్నాయి. వలస పాలన కాలంలో వీటిని అక్రమంగా తరలించారని నిర్ధారించిన డచ్ కమిటీ సిఫారసుల మేరకు, భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనతో వీటిని తిరిగి అప్పగించడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం" అని పేర్కొన్నారు. చోళుల గొప్పతనాన్ని, వారి సంస్కృతిని, సముద్ర వాణిజ్య నైపుణ్యాన్ని భారత్ ఎంతో గర్వంగా స్మరించుకుంటుందని తెలిపారు. ఈ ఫలకాలను ఇన్నాళ్లు భద్రపరిచిన లైడెన్ యూనివర్సిటీకి, నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఈ ఫలకాలను అధికారికంగా భారత్‌కు తరలించనున్నారు.

## వడగాల్పులకు 3,000 కోళ్లు బలి.. పిడుగుపాటుకు యువకుడు, 30 గొర్రెల మృతి

**తెలంగాణలో 44.5 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు**

**వడదెబ్బకు వనపర్తి జిల్లాలో వేల కోళ్లు మృత్యువాత**

**రానున్న మూడు రోజులు ఎండలు మరింత పెరిగే అవకాశం**

**అండమాన్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు**

తెలంగాణలో విపరీత వాతావరణ పరిస్థితులు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ఒకవైపు భానుడి ప్రతాపంతో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండగా, మరోవైపు అకాల వర్షాలు, పిడుగులతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఎండల తీవ్రతకు వేలాది కోళ్లు ప్రాణాలు కోల్పోగా, పిడుగుపాటుకు ఓ యువకుడు, మూగజీవాలు బలయ్యాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లా బోరాజ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ 42-43 డిగ్రీల ఉష్ణోగ్రతలతో నగరం నిప్పుల కొలిమిలా మారింది. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ ఎండల తీవ్రతకు వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ఓ కోళ్లఫారంలో సుమారు 3,000 కోళ్లు మృత్యువాత పడ్డాయి. మరోవైపు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మార్కెట్ యార్డుల్లోని ధాన్యం రాశులు తడిసి నీటిలో కొట్టుకుపోయాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో పొలంలో పంటను కాపాడుకునే ప్రయత్నంలో పిడుగుపాటుకు గుర్రై నగేష్ (26) అనే యువకుడు మరణించాడు. కొల్లాపూర్ మండలంలో మరో ఘటనలో పిడుగుపాటుకు 30 గొర్రెలు బలయ్యాయి. కాగా, నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని, మే 26వ తేదీకి అటుఇటుగా కేరళను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీనపడిందని, ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# బండి భగీరథ్ సరెండర్

తప్పుడు ప్రచారం చేశారన్న ఆరోపణలతో 14 మంది యూట్యూబర్లు, సోషల్‌మీడియా నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. మరో 27 మందిపై కూడా ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, తన కుమారుడు ఎలాంటి తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. చట్టంపై గౌరవంతోనే భగీరథ్‌ను న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న ఆధారాల ఆధారంగా కోర్టులో న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# పేదలకే దగ్గరగా ఇందిరమ్మ ఇళ్లు

పూర్తి చేసుకునేందుకు కూడా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అందిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన రెండు పడకగదుల ఇళ్లలో అసంపూర్తిగా ఉన్న వాటిని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించి పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇళ్ల పథకానికి కేంద్రం విడుదల చేయాల్సిన ఒక్కో ఇంటికి రూ.1.13 లక్షల వాటా ఇంకా అందలేదని మంత్రి పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేయదని, అవసరమైతే మొత్తం రూ.5 లక్షల సహాయాన్ని రాష్ట్ర ఖజానా నుంచే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో రాష్ట్రంలో భూముల ప్రభుత్వ విలువలను కూడా సవరించనున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ పరిధిలో బహిరంగ మార్కెట్ విలువలు భారీగా ఉన్నప్పటికీ ప్రభుత్వ విలువలు తక్కువగా ఉన్నాయని, అందుకే ఎకరాకు కనిష్ఠంగా రూ.15 లక్షల విలువ నిర్ణయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: ప్రధాని మోదీకి కవిత లేఖ

**ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ**

**కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్**

**కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం**

**హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ**

**నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. "కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## వాహనదారులకు షాక్.. మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు

**కేజీ సీఎన్‌జీపై రూ.1 పెంపు**

**రెండు రోజుల్లో రెండోసారి పెరిగిన ధరలు**

**మొత్తంగా రూ.3 అదనపు భారం**

**ఢిల్లీలో కేజీ ధర రూ.80.09**



వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచింది. కేజీకి ఒక రూపాయి చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ ధరలు రెండోసారి పెరిగాయి. శుక్రవారం కూడా కేజీ గ్యాస్‌పై రూ.2 చొప్పున పెంచారు. దీంతో మూడు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ వాహనదారులపై రూ.3 అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. నోయిడా-గాజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదైంది. ఈ పెరిగిన కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# పెట్రోల్ డీజిల్ రేట్లను తగ్గించాలి

ఖమ్మం, మే 16( వాయిస్ టుడే )

కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం పడే విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచారని సిపి ఐ ( ఎంఎల్) మాస్ లైన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది ఈరోజు ఖమ్మం నగరంలోని నాలుగో డివిజన్లో టియుసిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం వరుసగా పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం వల్ల కార్మికులకు మధ్యతరగతీ కుటుంబాల పై ఆర్థిక భారం పడుతుందిరవాణా రంగంపై వీటి ప్రభావం వల్ల నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని వారన్నారు దేశంలో ప్రజలందరికీ పొదుపు సూత్రాలు చెప్పినటువంటి నరేంద్ర మోడీ ఆచరణలు మాత్రం వాటి వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం అంటే ఆదాని అంబానీ ఆస్తులను పెంచడం తప్ప మరొకరు కాదని వారి విమర్శించారు ఇప్పటికైనా పెంచిన పెట్రోల్




డీజిల్ రేట్లు తగ్గించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ప్రజాస్వామ్యవాదులు కలుపుకొని ఐక్య పోరాట నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# మరో సమరానికి సై...

### తొలితరం తెలంగాణ ఉద్యమ కారులు

### ఎం.డి. జహీర్ అలీ



ఖమ్మం, మే 16( వాయిస్ టుడే )

తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించే కమిటీ లో కనీసం ఒక్కరంటే ఒక్క రు కూడా తొలితరం ఉద్యమకారులకు అవకాశం లేకపోవటం, తెలంగాణ ఉద్యమకారులకు అవమానం, మెదటితరం ఉద్యమకారుల భాగస్వా మ్యం లేకుండానే కేవలం ఒక్క తుదితరం తోనే తెలంగాణ సాధించారా..?అని తెలంగాణ తొలి ఉద్యమకారులు, ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జహీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. మనకు తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ నాయకత్వం, సోనియా గాంధీ అనే విషయమే మర్చిపోయారా? ఇపుడు బిఆర్ఎస్ కు మేలు చేసే కార్యచరణ ఎలా తీసుకుంటారు.? , కేశవరావు ఇంట్లో ఒక పోస్టు ఇచ్చారు చాలదా? మళ్లీ ఈయనకు అవసరమా? తెలంగాణ ఉద్యమం లో ఎంతో మంది ముస్లిం మైనారిటీ ల త్యాగాలు న్నాయి. కానీ ఈ కమిటీ లో ఒక మైనారిటీ కూడా లేరు, మైనారిటీలు పలువురు తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పని చేసిన విషయం మీకు తెలియదా? ఈ కమిటీ కి ఇపుడు చైర్మన్ గా ఎంపికైన పచ్చి అవకాశ వాది కె. కెశవరావు స్వయంగా గత 10 ఏండ్లు బిఆర్ఎస్ పార్టీలో ఉండి అప్పుడు ఏమీ చేయకుండా, ఇపుడు మళ్ళీ అధికార కాంగ్రెస్ పార్టీ పంచన చేరి తనకోసం ఫ్యామిలీ ప్యాకేజీలు మాట్లాడు కోవడంలో బిజీ అయ్యారు తప్పితే, ఆయన తెలంగాణ ఉద్యమకారుల కు ఏమి చేశారు? ఇప్పుడు ఏమి చేస్తారు ? రేవంత్‌రెడ్డి సర్కారుకు నిజంగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలి అనుకుంటే, వాళ్ళ బాధలు కష్టాలు తెలిసి స్పందించే వారితోనే కమిటీ వెయ్యాలని, అందరిని సంప్రదించాకే కమిటి కార్యచరణ మెదలెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని కోరుతున్నాను. కమిటీ ఏర్పాటు లోనే డొల్ల తనం ఏర్పడితే న్యాయం జరుగుతుందనే భావన కూడా రాదని జహీర్ అలి విమర్శించారు .

### హక్కుల కోసం తొలి ఉద్యమం

1969లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం తొలి ఉద్యమం ప్రారంభించిన ఖమ్మం ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించకపోవడం, ప్రాధాన్యత ఇవ్వకపోవటానికి, మూర్ఖులుగా భావిస్తోందా? అనే భావన వ్యక్తం అవుతుందని జహీర్ అలి అన్నారు. అప్పుడు డాక్టర్ కేశవరావు గానీ, నామినేట్ అయిన మిగతా ఐదుగురు సభ్యులు గానీ పుట్టలేదు, 'ఆంధ్ర దొపిడి రాజ్యం దొంగల రాజ్యం'కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల కోసం పోరాడటానికి కళ్ళు కూడా తెరవలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు, చైర్మన్‌గా, ప్రభుత్వ సలహాదారుల బృందంలో సభ్యులుగా అవ్వడానికి అర్హత కొలమానం ఏమిటని అడుగుతున్నారు. రేవంత్ తీసుకున్న నిర్ణయం చట్టరీత్యా సరైనది కాదు. ఇది తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిజంగా పోరాడిన యోధులకు, అవమానకర నిర్ణయమని, ముఖ్యంగా గత 55 ఏళ్ల ఉద్యమంలో మరణించిన ఎన్నో కుటుంబాలు న్యాయం కోసం వేచి ఉన్నారు. ఆశతో బ్రతికి ఉన్న మరో సుమారు 350 మంది యువ కార్యకర్తలకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ పాలక ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మేము ఇకపై సహించబోము. తెలంగాణలోని అధికార వర్గాలకు ఇది చివరి హెచ్చరికగా భావించాలని జహీర్ అలీ తెలిపారు.

# బీహార్ నుండి తెలంగాణ కు గంజాయి సరఫరా

### - బాల్ నగర్ లో 3.150. కేజీల గంజాయి పట్టివేత

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మే 16

జడ్చర్ల /బాల్ నగర్: బీహార్ నుంచి వలస వచ్చి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు మహబూబ్నగర్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, తెలిపారు. జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ లో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు సీఐ విప్లవరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు కార్తీక్ రెడ్డి, నాగరాజు బృందంతో కలిసి వెళ్లి విచారించారు. నిందితుడు బీహార్‌లోని పాట్నాకు చెందిన ఉపేందర్‌గా గుర్తించారు. అతని వద్ద 3.150 కేజీల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్, హోండా ఆక్టివా వాహనాన్ని సీజ్ చేశారు. ఉపేందర్‌ను విచారించగా, బీహార్ నుంచి తీసుకొచ్చి మూడు నుంచి నాలుగు గ్రాముల ఒక ప్యాకెట్ గా చేసి రూ. 400కు విక్రయిస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఎవరైనా ఎక్కడైనా గాంజాయి విక్రయించినా, కొన్నా సెల్ ఫోన్ నెంబర్లు 9030019943,8712658866 సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలను, పోలీసు బృందాన్ని అభినందించారు.



# వల్లభి చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి

ముదిగొండ మండలం మే 16 వాయిస్ టుడే :

ఆంధ్రా ప్రాంతం నుండి తెలంగాణలోకి మొక్కజొన్నలు తరలివచ్చి ఇక్కడి మార్కెట్లలో అమ్ముడుపోతున్నాయనే సమాచారం నేపథ్యంలో ముదిగొండ మండల అధికారులు శనివారం అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని వల్లభి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను ముదిగొండ తహశీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి (ఏూూ) సరిత కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వారు చెక్‌పోస్ట్‌లోని వాహనాల రాకపోకల రిజిస్టర్లను, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా సరిహద్దు దాటి వచ్చిన వాహనాల వివరాలను పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఆంధ్రా ప్రాంతం నుండి ఎలాంటి మొక్కజొన్నల నిల్వలు లేదా రవాణా వాహనాలు ముదిగొండ మండలంలోకి ప్రవేశించలేదని స్పష్టం చేశారు. అలాగే "స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యత. ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా పంటలు తరలివచ్చి ఇక్కడి మార్కెట్లను దెబ్బతీయకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం అన్నారు

### సిబ్బందికి కఠిన ఆదేశాలు:

చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర రాష్ట్రాల నుండి మొక్కజొన్నలు గానీ, ఇతర పంటలు గానీ సరిహద్దు దాటి రాకుండా కఠిన నిఘా పెట్టాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, విధుల్లో అలసత్వం వహిస్తే సిబ్బందిపై కూడా చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.




# రేవంత్ నిర్ణయం చట్టరీత్యా సరైంది కాదు

### - మహమ్మద్ జహీర్ అలీ



ఖమ్మం మే 16 (వాయిస్ టుడే )

1969లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం తొలి ఉద్యమం ప్రారంభించిన ఖమ్మం ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించకపోవడం, ప్రాధాన్యత ఇవ్వకపోవటానికి, మూర్ఖులుగా భావిస్తోందా? అనే భావన వ్యక్తం అవుతుందని, తెలంగాణ తొలి ఉద్యమకారులు, ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జహీర్ అలీ తన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు డాక్టర్ కేశవరావు గానీ, నామినేట్ అయిన మిగతా ఐదుగురు సభ్యులు గానీ పుట్టలేదు, 'ఆంధ్ర దొపిడి రాజ్యం దొంగల రాజ్యం'కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల కోసం పోరాడటానికి కళ్ళు కూడా తెరవలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు, చైర్మన్‌గా, ప్రభుత్వ సలహాదారుల బృందంలో సభ్యులుగా అవ్వడానికి అర్హత కొలమానం ఏమిటని అడుగుతున్నారు. రేవంత్ తీసుకున్న నిర్ణయం చట్టరీత్యా సరైనది కాదు. ఇది తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిజంగా పోరాడిన యోధులకు, అవమానకర నిర్ణయమని, ముఖ్యంగా గత 55 ఏళ్ల ఉద్యమంలో మరణించి, న్యాయంపై ఆశతో బ్రతికి ఉన్న 350 మంది యువ కార్యకర్తలకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ పాలక ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మేము ఇకపై సహించబోము. తెలంగాణలోని అధికార వర్గాలకు ఇది చివరి హెచ్చరికగా భావించాలని, జహీర్ అలీ ప్రకటనలో తెలిపారు.

# భీమా జువెల్స్‌లో ఘనంగా కార్డియో అవగాహన

ఖమ్మం , మే 16( వాయిస్ టుడే )



ఖమ్మం భీమా జువెల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డియో అవగాహన కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెం పొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజ లకు సూచనలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చక్ర హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ లవకుమార్ హాజరై గుండె ఆరోగ్య పరిరక్షణపై కీలక సూచనలు చేశారు. ఆయనతో పాటు హాస్పిటల్ వైద్య బృందం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి పాల్గొన్న వారికి రక్తపోటు, షుగర్, గుండె స్పందన వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లవకుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, అధిక ఒత్తిడి, అసమయ భోజనం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో గుండె సంబంధిత వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు

# సోనియా గాంధీ , రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం




ఖమ్మం, మే 16( వాయిస్ టుడే )

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీ.వో ఆర్డి నంబర్ 679 ను జారీ చేసినందుకు, ఖమ్మం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉద్యమకారుల చిరకాల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఉద్యమకారులంతా చాలా ఆనందంతో ఉన్నారు గాని, కమిటీ యొక్క విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని కాలయాపన చేయకుండా శ్రీకృష్ణ కమిటీ లాగా ఊరూ,ఊరూ వాడ,వాడ తిరిగి ఉద్యమకారులను, నాయకులను నేరుగా కలిసి గుర్తింపు కార్డులను జారీ చేసి తుది నివేదికను తయారుచేసి తక్కువ టైంలో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు.

# గ్రామీణ నిర్మూలన పేదరిక ఐకెపి సంస్థ సెర్ప్ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే16

సారంగాపూర్ మండలంలోని తాంద్ర. జి, వైకుంఠాపూర్ గ్రామల లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది గారు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు మహిళలకు ఉచిత బస్సుగాని, మహాలక్ష్మి పథకం ప్రారంభించింది అలాగే ఐకెపి సెంటర్లు కూడా మహిళల ద్వారానే వడ్ల కొనుగోలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు దళారులకు అమ్మకూడదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్ లలో వడ్లు గాని మక్కాలు గాని అమ్మాలని అన్నారు. ఏ గ్రేడ్ క్వింటాల్ ధర 2389 రూపాయలకు కామన్ గ్రేడ్ క్వింటాల్ ధర 2369, రూపాయలకు రైతులు అమ్ముకోవాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సన్న రకం వరికి 500 రూపాయల బోనస్ ఇస్తుంది అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల, ఐకెపి ఏపీఎం మాధురీ, సీసీలు విగ్నేష్, భూమేష్, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండలం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ భూమారెడ్డి, రాహుల్, మార్కెట్ డైరెక్టర్ ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుకర్, సూర్యం, కరుణాకర్, దయానంద్,కుర్మే పెద్ద గంగన్న, నాయకులు కొడిమలగంగన్న గ్రామ వివో అధ్యక్షురాలు సాకాలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో కేజీబీవి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### విద్య అబివృద్దికి ప్రజా ప్రభుత్వం కృషి వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే16

నిర్మల్ జిల్లా: ఖానాపూర్ నియోజకవర్గంలో పెంబి,దస్తూరాబాద్,ఖానాపూర్ మండలాల్లో కేజీబీవి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు, త్వరితిగతిన నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమల ఏర్పాటు చెయ్యాలని పాఠశాల సిబ్బందికి, గుత్తేదారుకు సూచించారు.నాణ్యతతో త్వరితిగతిన పనులు పూర్తి చేయాలన్నారు. దస్తూరాబాద్ లో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే గారిని సన్మానించి అదనపు గదులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోగలం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ,అధికారులు స్థానిక సర్పంచ్,వార్డ్ సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్ లు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ సంస్కృతి గొప్పది

### ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖు తడిగుప్పుల శంకరయ్య
### శ్రీపురం కాలనీలో ఘనంగా హిందూ సమ్మేళనం

కరీంనగర్,మే 16(వాయిస్ టుడే): హిందూ సంస్కృతి చాలా గొప్పదని ఆ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖుల శంకరయ్య అన్నారు. సిరిపురంతో పాటు సమీప బస్తీలకు చెందిన ప్రాంత వాసుల హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన శంకరయ్య మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక నైతిక ధార్మిక విజ్ఞాన సంపదకు నిలయమని, ఎందరో మహనీయులు ఇక్కడ జన్మించి మన దేశ వైభవాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. విదేశాలకు ఆధ్యాత్మిక విజ్ఞాన వైదిక ధార్మిక బిక్ష పెట్టింది మన దేశమేనని పేర్కొన్నారు.నేడు సమాజంలో లవ్ జిహాది మతమార్పిడులు గోవధలు హిందువులపై ఆకృత్యాలు పెరిగిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికంతటికీ కారణం అనైక్యత లోపమని తెలిపారు. హిందువులంతా ఏకమై హిందూ శక్తిని లోకానికి అందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. అంతకుముందు పెద్దపల్లి డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కంచర్ల శ్రీలత, బోయినపల్లికి చెందిన ముక్తానంద స్వామి మాట్లాడారు.సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో బల్మూరి రామచందర్ రావు,ఇంజనీర్ కోల అన్నారెడ్డి,మదాసు రామ రావు,చిందం శ్రీనివాస్,చావా నాగేశ్వర్ రావు,జయ రామ కృష్ణ,దాసరి అంజా రెడ్డి,కట్ట లక్ష్మన్ రెడ్డి, సి.హెచ్.




సత్యనారాయణ,వెంకట రత్నం, శ్రీనివాస్ రెడ్డి,నల్ల రాజయ్య,మద్ది నారాయణ,మాడిశెట్టి అశోక్,గంధం నర్మద,నిమ్మనేని లక్ష్మణ్ రావు,మధుగంటి గంగ రెడ్డి,ఆనంద్ కుమార్,రావుల సమ్మయ్య,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# నేతలు నియోజక వర్గాల వారిగా ఓటరు జాబితా సవరణకు కార్యకర్తలను సంసిద్ధం చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్
### ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో సమావేశం

కరీంనగర్,మే 16(వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు కార్యకర్తలకు ఓటరు సవరణ జాబితాపై అవగాహన కల్పించి బూత్ లెవెల్ కార్యకర్తలను నియమించి సన్నద్ధం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జిలు, అబ్జర్వర్లతో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సంస్థాగత అభివృద్ధిపై చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో డిసిసి అధ్యక్షులు మండలాల వారిగా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు.ఓటరు జాబితా సవరణ పై నియోజకవర్గ ఇంచార్జి లు,కోఆర్డినేటర్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా వరి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా పార్టీ నేతలు క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు.పార్టీలో ముందు నుండి క్రియాశీలంగా ఉన్న వారికి గుర్తింపు ఇవ్వాలి.నామినేటెడ్ పార్టీ పదవుల్లో పార్టీ నిర్ణయించిన విధంగా మూడుసంవత్సరాలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి అని సూచించారు.అనంతరం ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ కరీంనగర్ పార్లమెంట్ ముఖ్య నేతలతో కలిసి జూమ్ సమావేశంలో పాల్గొన్నారు.ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఓటరు జాబితా



సవరణపై నేతలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,కెకె మహేందర్ రెడ్డి,ఒడితల ప్రణవ్,నియోజకవర్గ కోఆర్డినేటర్స్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,దుధం వెంకట రమణ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్,ఆదేం రాజ్ దేఖపతి,సౌజన్య గౌడ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్,మే 16(వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి జీవో నెంబర్ :679 విడుదల చేసిన సందర్భంగా ఉద్యమ కారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నమ్మన్నారు .కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్యులు,దుద్దిల్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కమిటీ చేర్మెన్ కే. కేశవరావు,సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీలు,ప్రో.కోదండరాం, అద్దెంకి దయాకర్,మోతే శోభనరెడ్డి రాములు నాయక్ లకు పాలాభిషేకం చేసి,స్వీట్లు పంపిణీ చేస్తూ కృతజ్ఞతలు తెలిపామన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తెలంగాణ జీఎస్ ఆనంద్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షులు గొడిశల రమేష్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల రాజు,రాష్ట్ర నాయకులు బొల్లం లింగమూర్తి,జిల్లాఉపాధ్యక్షులు సత్తినేని శ్రీనివాస్,నగర కార్యదర్శి మంద వెంకన్న గౌడ్,కరీంనగర్ మండల అధ్యక్షులు చిందం రాజేశం , బూర్ల ప్రకాష్,వెన్నం రాజి రెడ్డి, పెద్దిరాజు సత్యనారాయణ రాజ్ , చిందం మల్లయ్య,కొలిపాక శ్రీనివాస్, బిందు,మెరుగు లక్ష్మీ,లింగంపల్లి సత్యనారాయణ,మహేందర్,పల్లె నారాయణ గౌడ్,పెద్దపల్లి మధుసూదన్,వాసం సత్యనారాయణ,గుమ్మడి శ్రీధర్, ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి కోట సిరి శంకర్,రాకేష్,సతీష్,మజార్ పాల్గొన్నారు.



# డివిజన్లలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,మే 16(వాయిస్ టుడే): నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 19వ మరియు 21వ డివిజన్లలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు,నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగంగాకొనసాగుతున్నాయని పేర్కొన్నారు.19వ డివిజన్ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ కుమార్ గౌడ్,21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం,మున్సిపల్ అధికారులు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలి

### స్పందన వికలాంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 16

కాంగ్రెస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలని నిర్మల్ జిల్లా స్పందన వికలాంగుల జనరల్ సెక్రటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ విజ్ఞప్తి చేశారు. మే 16 శనివారం రోజున వారి స్వంత గ్రామమైన నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం తాంద్ర. జి.గ్రామంలో మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది వికలాంగులు అనేక సామాజిక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్భర జీవితలు గడుపుతున్నారని అని ఆయన అన్నారు. వికలాంగుల విభాగాలు ఏర్పాటు చేసి వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరినారు. అలాగే వికలాంగులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి దాని ద్వారా స్వతంత్ర భారతావనిలో 79 ఏళ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు రాజకీయ అవకాశాలు దక్క పోవడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలోనూ పార్టీ నిర్ణయల్లోను వికలాంగులకు సరైన ప్రాధాన్యత లభిస్తుందని ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ త్వరలో చేపట్టబోయే నూతన కార్యవర్గంలోనూ వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

# పెంబి మండలంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 16

నిర్మల్ జిల్లా: పెంబి మండలం నాగపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతులు , మహిళలు అనేక సంక్షేమ పతాకాలు పొందుతున్నారు అన్నారు.మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ అబివృద్ధి చేస్తుంది అని , మహిళా సంఘాల ద్వారా రాష్ట్రంలో వరి కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్సులు,పెట్రోల్ బంక్ లు , నడిపిస్తూ, వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ .అధికారులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి కళ్యాణం షాదీ ముబారక్, చెక్కులు అందజేత



**వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా**

మే 16 జడ్చర్ల /నవాబు పేట్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమా ఎంపీడీవో , జయరాం నాయక్ , ఎమ్మార్వో సురేష్, నవాబుపేట్ గ్రామ సర్పంచ్ గీతా రాణి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయండి

### - కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్,మే 16(వాయిస్ టుడే):

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గారు మే 18, సోమవారం రోజున కరీంనగర్ జిల్లాకు మొదటిసారి విచ్చేస్తున్న సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసినారు.మే 18, సోమవారం ఉదయం 09:00 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుండి ఇందిరా గార్డెన్స్ వరకు నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనవలసిందిగా కోరారు.ర్యాలీ అనంతరం ఇందిరా గార్డెన్స్లో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సన్మాన సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,మైనింగ్,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం,మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ,ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర,జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు,పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులు హాజరవుతున్నట్లు తెలిపినారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల,విభాగాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి.. ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

### ::: అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం




కరీంనగర్,మే 16(వాయిస్ టుడే): నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్య సాధన దిశగా సమన్వయంతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మ్యాపింగ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దశను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని,ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కరీంనగర్‌లోని పద్మనగర్, ఆరేపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పురోగతి, మౌలిక సదుపాయాలు, పెండింగ్ అంశాలపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఇండ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యుత్,నీటి సరఫరా,పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ పనుల పూర్తి చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో ముందుకెళ్లాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్,తహసీల్దారులు లక్ష్మీ నరసింహారావు, నరేందర్ వెంకటలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# నగరానికి భారీగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిధులు సాధించడమే లక్ష్యం

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

### కేంద్ర ప్రభుత్వ సహకారంతో నగరాభివృద్ధికి కొత్త దిశ

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

### కృషితో కరీంనగర్‌కు ప్రత్యేక గుర్తింపు



కరీంనగర్,మే 16(వాయిస్ టుడే)::నగరాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశస్థాయిలో ఆదర్శవంతమైన,ఆధునిక మౌలిక వసతులు కలిగిన స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా నగరపాలక సంస్థ రూపొందించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రతిపాదనల పరిశీలనలో భాగంగా ఢిల్లీ నుండి విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులు దీపు టామ్ కరీంనగర్ నగరంలోని పలు అభివృద్ధి ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర బృంద సభ్యులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,ఎస్ ఈ మరియు ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి ప్రణాళికలు, ఆధునిక రహదారులు, సీసీ డ్రైన్లు,అర్బన్ మొబిలిటీ,స్మార్ట్ మౌలిక వసతులు, పర్యావరణ హిత ప్రాజెక్టులు తదితర అంశాలను కేంద్ర బృందానికి సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం ఆనందకరం. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతర కృషి, పట్టుదల వల్లే కరీంనగర్‌కు కేంద్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది.భారతీయ జనతా పార్టీ ప్రజా సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ కరీంనగర్ నగరానికి భారీ స్థాయిలో నిధులు తీసుకురావడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు.అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా కరీంనగర్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాము. ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలు,విశాల రహదారులు,ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ,గ్రీన్ స్పేస్‌లు,స్మార్ట్ సిటీ మౌలిక వసతులు అందించడమే మా ధ్యేయం.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటం వల్లే అభివృద్ధి పనులకు వేగం పెరిగింది.కరీంనగర్ నగరాన్ని దేశంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాము అని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎప్పటికప్పుడు కరీంనగర్ అభివృద్ధి అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ నగరానికి అవసరమైన నిధులు,ప్రాజెక్టులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో సమతుల అభివృద్ధి చేపడుతున్నాము అన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కరీంనగర్ నగర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది అని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కేంద్ర బృందం పలు ప్రతిపాదిత అభివృద్ధి ప్రాంతాలను సందర్శించి అధికారులతో చర్చలు జరిపింది. నగరాభివృద్ధిపై కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటున్న ముందడుగు చర్యలను కేంద్ర బృందం అభినందించింది.

# కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ::: మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్

### : మెదక్‌లో కుటుంబ సర్వే కు శ్రీకారం



కుటుంబ సర్వేలో మున్నూరు కాపులు అందరూ భాగస్వాములు కావాలని మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో చెప్పిన కుటుంబ సర్వేకు మెదక్ లో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిట్లంబెస్ లోని మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ నిర్దిష్టమైన గణాంకాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాలు, మండలాలు, వార్డులు, మున్సిపాలిటీలు, జిల్లాల వారీగా మున్నూరు కాపు కుటుంబాలు, జనాభా ఎంత ఉందనేది గుర్తించేందుకు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. సమాజ అభివృద్ధి దిశగా కీలకమైన అడుగుగా చేపట్టిన ఈ సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మున్నూరు కాపు జనాభా ఎక్కువగా ఉన్న కరీంనగర్, సూర్యాపేట జిల్లాలో ఇటీవల సర్వే ప్రారంభించగా మూడవదిగా మెదక్ జిల్లాలో మొదలు పెట్టినట్టు చెప్పారు. ప్రతి మున్నూరు కాపు కుటుంబ వివరాల సేకరణ, విద్య, ఉపాధి, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ, సమాజ సమస్యలపై సమగ్ర నివేదిక తయారీ, ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేత ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ సర్వే కోసం ప్రత్యేక యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని మున్నూరు కాపు కుటుంబ సభ్యులు అందరూ ఈ సర్వేలో పాల్గొని, నిర్ణిత వివరాలు పొందుపర్చాలని, సర్వేను విజయవంతం చేసి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంఛార్జి నీలం నర్సింలు పటేల్. అపెక్స్ కమిటీ సభ్యులు మామిండ్ల అంజయ్య పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేమె యాదగిరి పటేల్, రాష్ట్ర నాయకులు వెంకన్న పటేల్, జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు తిమ్మన్న గారి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు కామాటి కృష్ణ పటేల్, నాయిని శేఖర్ పటేల్, బండ నరేష్ పటేల్, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు కొంగటి గట్టేష్ పటేల్, కార్యదర్శి బెండల అశోక్ పటేల్, కోశాధికారి నాయిని ప్రసాద్ పటేల్, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు పెండల నాగభూషణం పటేల్, ఆయా శాఖల అధ్యక్షులు కాస యాదగిరి పటేల్, నింగమైల మల్లేశం పటేల్, మాజీ అధ్యక్షుడు ఆకుల భిక్షపతి పటేల్, బెండల స్వామి పటేల్, నల్లాల విజయ్ పటేల్, మాజీ కౌన్సిలర్ ఆవారి శేఖర్ పటేల్, సంగాయిపేట నర్సింలు పటేల్, కొంగటి మల్లేశం, అల్లం మధు పటేల్, పటేల్, కిష్టంగారి శివకుమార్ పటేల్, కాస కృష్ణ పటేల్,బెండల మల్లేశం పటేల్ , బోనగిరి వినోద్ పటేల్, ఆది వంశీ పటేల్, అవారి రమేష్ పటేల్, మాడిశెట్టి రాజు పటేల్, అనాసారం శ్రీనివాస్ పటేల్, నాగరాజు పటేల్, నియోజకవర్గ కోఆర్డినేటర్ వీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# సెంట్రింగ్ కాంట్రాక్టర్సర, కార్మికుల సమ్మె కు బొంతు శ్రీదేవి సంఘీభావం

నాగారం, మే 16:-(వాయిస్ టుడే) కాప్ర జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్, కార్మికుల సమస్యలపై కాప్ర జోన్ లో శనివారం అమావాస్య నుండి సమ్మెకు దిగడంతో వారికి మాజీ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ మీ సెంట్రింగ్ వర్క్ లో అనేక సమస్యలు వున్నాయని, మీకు రావాల్సిన న్యాయబద్దమయిన హక్కులు మీకు రావాలని, చనిపోయిన కార్మికుడికి ఇరవై లక్షల ఎక్స్ గెషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడి పెన్షన్ ప్రకటించాలని ప్రభుత్వానికి నా వంతుగా నివేదిక సమర్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడిగే ప్రభు గౌడ్ , గోపాల్ యాదవ్, సదానంద్, కాప్ర జోన్ సెంట్రింగ్ నాయకులు కనకరాజ్ గౌడ్, మంచాల మల్లేష్, బాల్దె శ్రీశైలం , కుందనపల్లి మల్లేష్, కళ్లెం రాము నర్సింహారెడ్డి, నర్సింగరావు జహంగీర్, నాగరాజు , తో పాటు వందల మంది కాంట్రాక్టర్స్, కార్మికులు పాల్గొన్నారు.



# డెంగ్యూపై అవగాహన ర్యాలీ

నాగారం, మే 16:-(వాయిస్ టుడే): జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం జమ్మిగడ్డ బీ జే ఆర్ కాలనీలో డెంగ్యూ పై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాల గురించి ప్రజలను చైతన్య పరచడం, ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు మరియు వ్యాధి గురించి జాగ్రత్తలును ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి ఎంటమాలజీ విభాగం, జమ్మిగడ్డ లోని పిహెచ్సి సిబ్బంది, జమ్మిగడ్డ లోని వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.




# పోలీస్ గేమ్స్ లో బంగారు పతకాలు సాధించిన ఏసిపి మాధవి

### ::: ఘనంగా సన్మానించిన మాస్టర్ క్రీడాకారులు

హుజురాబాద్ మే 16 (వాయిస్ టుడే): ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరిగిన అఖిల భారతీయ పోలీస్ క్రీడా పోటీల్లో హుజూరాబాద్ ఏసిపి వి. మాధవి టేబుల్ టెన్నిస్, బ్యాట్మెంటన్ లలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించిన సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు శనివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల గుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు మాట్లాడుతూ పోలీస్ శాఖ విధినిర్వాహనలో బిజీ గా ఉంటూ ప్రజలకు నిరంతం సేవలందించడంతో పాటు, తనకున్న క్రీడారంగం పట్ల మక్కువతో సాధన చేస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించడం గర్వ కారణమని అన్నారు. ఏసిపి మాధవి మహిళలకే కాకుండా నేటి యువతకు ఆదర్శమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా తమకు ఉన్న నైపుణ్యాన్ని రుజువు చేసుకోవడానికి మంచి వేదిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ మారేపల్లి మొగిలయ్య, అంతర్జాతీయ క్రీడాకారులు వంతడుపుల రఘు, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), మంద జగన్, మామిండ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# దివంగత కాంగ్రెస్ నేత కుటుంబ సభ్యులకు పరామర్శ

### కాంగ్రెస్ పార్టీ పక్షాన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్

జమ్మికుంట మే 16 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ సలీం ఈ నెల నాలుగో తేదీన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఈ నెల పద్నాలుగు తేదీన తుదిశ్వాస విడిచాడు. కాగా శనివారం రోజు కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ సలీం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ.. సలీం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో కూడిన కార్యకర్త అని, పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ పక్షాన నిలబడిన సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మొహమ్మద్ కలీమొద్దీన్, మొహమ్మద్ అజీమ్, లాయఖ్ ఖాద్రీ, సలీం పాష తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక

మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి దేవేంద్రం, కోశాధికారిగా మదూరి పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా కొత్త సీతారాములు ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్లో సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులంతా అధ్యక్షుడు ఎంపిక నిర్ణయాన్ని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిర్ణయానికి వదిలేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ మేరకు జిల్లాస్థాయిలో సంఘం నిర్మాణం, భవిష్యత్ అవసరాలు, సమస్యలపై చురుకుగా స్పందించే తత్వం కలిగిన శీలంశెట్టి వీరభద్రం పేరు ఆయన ప్రకటించగా సభ్యులంతా హర్షధ్వానాలతో అంగీకారం తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలైన యువజన, మహిళా విభాగాలకు సైతం ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకున్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా తోట రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాటేటి కిరణ్ కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పగడాల మంజుల, తోట సుజలా రాణి ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రముఖులు మేకల బిక్షమయ్య,ఆర్జెసి కృష్ణ, కనకం జనార్ధన్, పొదిల రవికుమార్, శెట్టి రంగారావు, లక్కినేని రఘు, గీతా వెంకన్న, పొన్నం వెంకటేశ్వర్లు, బచ్చు విజయ్ కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, వివిధ నియోజకవర్గాల బాధ్యులు ఆళ్ల కృష్ణ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, తోట గణేష్, మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, మాటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువును రూ35కోట్లతో అభివృద్ధి.... సహకరిస్తున్న
# సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాప్రా సర్కిల్ కాంగ్రెస్ నాయకులు

నాగారం, మే 16:-(జర్నలిస్ట్ డైరీ) : ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచన మేరకు కాప్రా చెరువు వద్ద సియం శ్రీ రేవంత్ రెడ్డి చిత్ర పటానికి శనివారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసినట్లు కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాప్రా చెరువు అభివృద్ధి కోసం రూ.35 కోట్ల నిధులను మంజూరు చేయడం ఎంతో ఆనందకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు కలగన్న కాప్రా చెరువు అభివృద్ధి ప్రాజెక్ట్ ఇప్పుడు నిజం అవుతోందన్నారు. కాప్రా చెరువు గతంలో స్థానిక కాప్రా, గాంధీనగర్, ఎల్లారెడ్డి గూడ, కందిగూడ, కుషాయిగూడ గ్రామాలకు వ్యవసాయానికి జీవనధారగా ఉండేదని, పట్టణీకరణలో చెరువు ఖబ్జాలకు గురై, అభివృద్ధికి నోచుకోక అడుగంటసాగిందని వాపోయారు. ఇప్పుడు ప్రజాపాలనలో హైడ్రా చెరువుల పునరుద్దరణ ద్వారా కాప్రా చెరువుకు గత వైభవం రానుందని స్థానిక గ్రామాలు, కాలనీల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాప్రా చెరువు అభివృద్ధి జరిగితే భూగర్భ జలనిల్వలు పెరుగుతాయని, పర్యావరణ సమతుల్యత మెరుగైతుందని, చెరువు మధ్యలో ఐలాండ్, బతుకమ్మ కుంట, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, సేదతీరడానికి ఆహ్లాదకరమైన పార్కు, సుందరమైన విధ్యుత్ వెలుగులతో అద్భుతంగా అభివృద్ధి చెందనున్నదని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వాలు కాప్రా చెరువు అభివృద్ధిపై హామీలు ఇచ్చినా, అవి మాటలకే పరిమితమయ్యాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం లోని చెరువుల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కృషి అభినందనీయం అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కాప్రా ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి కాప్రా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న డైనమిక్ సీఎం రేవంతన్న నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి



కార్యక్రమాలు జరుగుతుండటం ఆనందంగా ఉందని స్వర్ణరాజ్ శివమణి పేర్కొన్నారు. కాప్రా చెరువు వద్ద జరిగిన పాలాభిషేకం అనంతరం, పరిసర కాలనీల ప్రజలకు,మార్నింగ్ వాకర్స్ కు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు స్వర్ణరాజ్ శివమణి, పావని మణిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏ ఏం సి డైరెక్టర్ పూర్ణయాదవ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజు పాకాల, సెక్రటరీ మురళీ దండ్ల గార్లు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్,కాప్రా సర్కిల్ లోని వివిధ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పోలేపాక అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజిరెడ్డి,గడ్డం యాదగిరి, పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు,శ్రీధర్ రెడ్డి, వినోద్ కుమార్, నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి,రాకేష్ యాదవ్, కొబ్బనూరి నాగరాజు, రిజ్వాన్ ఖాన్, సత్తిరెడ్డి, జగదీష్ గౌడ్, తోటకూర శ్రీకాంత్,ఆదేపు శ్రీనివాస్, సతీష్ యాదవ్,సంతోష్ చారి, రాజు,శ్యామ్ చారి,వినోద్, గుణశేఖర్,రాజశీలన్, నాగరాజు యాదవ్,కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్,ఆకుల సంతోష్, ఇమ్రాన్, విజయ్, శఫీ, మానస్, శివ, భరత్ తదితరులు మరియు కాప్రా సర్కిల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది ప్రజల ఓటే




## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 16(వాయిస్ టుడే ) బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు 125 – గాజుల రామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (ఎస్ ఐ ఆర్ ) పై నిర్వహించిన అవగాహన సమావేశానికి గాజుల రామారం డివిజన్ కు చెందిన నాయకులకు, బిఎల్ఏలకు అవగాహన సదస్సు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమ నిర్వాహణ, పాటించవలసిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది ప్రజల ఓటే.2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు.దఅదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, అంజన్ గౌడ్, నవాబ్ భాయ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, పలు సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ జి. చంద్రయ్య మరణం న్యాయ రంగానికి తీరని లోటు
## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ...
## సంతాపం తెలిపిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ...

సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రముఖ న్యాయ కోవిదులు జస్టిస్ జి. చంద్రయ్య మరణం న్యాయ రంగానికి, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల సామాజిక న్యాయ పరిరక్షణకు తీరని లోటనీ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. జస్టిస్ చంద్రయ్య ఆకస్మిక మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ క్లిష్ట సమయాన్ని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటున్నామన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం వంటి ఒక సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి, నిరుపేద వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ... కేవలం తన స్వయంకృషి, అకుంఠిత పట్టుదల, నిబద్ధతలతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ధీశాలి జస్టిస్ చంద్రయ్య. సమాజంలో వెనుకబడిన వర్గాల నుండి వచ్చే ఎందరో యువతీ యువకులకు ఆయన జీవితం ఒక గొప్ప మార్గదర్శకమన్నారు. జస్టిస్ చంద్రయ్య అత్యంత ఆత్మీయులనీ, ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, ఎంత బిజీగా ఉన్నప్పటికీ తప్పనిసరిగా హాజరయ్యేవారనీ, ముఖ్యంగా "అలయ్ బలయ్" కార్యక్రమానికి ప్రతి సంవత్సరం ఎంతో ఆప్యాయతతో విచ్చేసి అందరితో మమేకమయ్యేవారనీ చెప్పారు. వెనుకబడిన వర్గాలు, నిరుపేదల పట్ల వారికి ఉన్న నిబద్దత అసాధారణమని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలనే తపనతో వారు జీవితాంతం కృషి చేశారనీ కొనియాడారు. న్యాయమూర్తిగా వారు అందించిన సేవలు, ఇచ్చిన తీర్పులు ఎల్లప్పుడూ చట్ట పరిధిని దాటకుండానే మానవీయ విలువలకు, నిష్పాక్షికతకు అద్దం పట్టాయి. ముఖ్యంగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ తొలి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, క్షేత్రస్థాయిలో పర్యటించి సామాన్యుల హక్కుల రక్షణ కోసం వారు పడిన తపన ప్రశంసనీయం. బలహీన వర్గాల, అణగారిన ప్రజల సమస్యల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఎనలేనిదనీ, అత్యున్నత స్థానాల్లో ఉన్నప్పటికీ ఎంతో నిరాడంబరంగా, సరళంగా ఉండే మహోన్నత వ్యక్తిత్వం వారిదన్నారు. ప్రజా హితం కోరి వారు చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయనీ చెప్పారు.

# ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా కో-కన్వీనర్‌గా సీతాఫల్‌మండి యువ నేత దీపిక ముదిరాజ్



సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): : సికింద్రాబాద్ సీతాఫల్‌మండి కి చెందిన యువ నేత దీపిక ముదిరాజ్ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా కో-కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, కేంద్ర క్యాబినెట్ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్‌లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దీపిక ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కృషి చేస్తానన్నారు. ఓబీసీ మోర్చా కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా చురుకుగా పనిచేస్తానని వెల్లడించారు.




# నాచారంలో పోలీసుల "మీ సురక్ష" అవగాహన కార్యక్రమం

నాచారం (వాయిస్ టుడే): మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, నాచారం పోలీస్ స్టేషన్ సీఐ ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో మీ సురక్ష (వీజుజు ాఖ=ూఖ–ానూా) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల భద్రత, నివాస ప్రాంతాలలో నేరాల నియంత్రణ, గృహ సహాయకుల వివరాల ధృవీకరణే లక్ష్యంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రారంభ దశలో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ ఐ వెంకటయ్య, ఎస్ ఐ మెబెల్లి, ప్రభాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కృష్ణ, మై ఫ్లవర్ ప్లాటినం, మై ఫ్లవర్ హైట్స్ అపార్ట్మెంట్ల వాసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారమే
# గురుకుల టీచర్ల బదిలీలు చేయాలి : టీఎస్ యుటిఎఫ్...

సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని సొసైటీల గురుకుల పాఠశాల టీచర్ల బదిలీలు విద్యాశాఖ జారీచేయబోయే మార్గదర్శకాలకనుగుణంగా మాత్రమే నిర్వహించాలని టియస్‌యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చావ రవి ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై నిషేదం ఎత్తి వేస్తు జి.ఓ. యంయస్ నెం. 38ని జారీ చేసిందని ఆ ఉత్తర్వుల ప్రకారం కేవలం మినిష్టిరియల్ సిబ్బందికి మాత్రమే బదిలీలు చేయాలని, ఈ మార్గదర్శకాలు ఉపాధ్యాయులకు వర్తించవు అని టియస్‌యుటిఎఫ్ అభిప్రాయ పడింది. జి.ఓ.38 లోని నిబంధన 8 (ఎ) ప్రకారం ఉపాధ్యాయులకు సంబంధించి విద్యాశాఖ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసుకొనుటకు అవకాశం కల్పించిందని అయితే ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎక్కువ మంది జనాభా గణన విధులలో ఉన్నందున జూలై, ఆగస్టు మాసంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టుటకు మార్గదర్శకాలు రూపొందించాలని టియస్‌యుటిఎఫ్ డిమాండ్ చేసింది. మే 2న జరిగిన జెఎసి సమావేశంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా, బదిలీలు ఉపాధ్యాయులకు అనుకూలమైన పద్ధతిలోనే నిర్వహించుకోవాలని సిఎం స్పష్టంగా చెప్పారన్నారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఒకే విధమైన నిబంధనలతో ఒకే సమయంలో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని శుక్రవారం జరిగిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు. ఇటీవల కొన్ని గురుకులాల యాజమాన్యాలు ఉపాధ్యాయ బదిలీలను జి.ఓ. 38 ప్రకారమే చేపట్టుటకు ప్రయత్నిస్తున్నాయని ఇది నిబంధనలకు విరుద్ధం కనుక టియస్‌యుటిఎఫ్ ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గురుకుల యాజమాన్యాలు విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ అయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ కోరింది.



## గిరినగర్ 283 డివిజన్ అభివృద్ధి పనులపై
# మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం

కుత్బుల్లాపూర్ మే 16(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు, పెద్దలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు ఐటీ శాఖ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కలిసి వినతిపత్రం సమర్పించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా 283 గిరినగర్ డివిజన్‌లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించాము. ముఖ్యంగా ఏపీహెచ్ బి కాలనీ, పట్వారి ఎన్‌క్లేవ్, గూడెమెంట్, ఇందిరాగాంధీ నగర్, ఆదర్శ్ నగర్, గిరి నగర్, గురుమూర్తి నగర్ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరియు సీసీ రోడ్ల అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బయ్యని శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం . అనిమిరెడ్డి , జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్‌రెడ్డి
## ఉచిత వైద్య శిబిరాన్ని కాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్,మే 16(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 278 డివిజన్ గాజులరామారం,సుభాష్ చంద్రబోస్ నగర్ లోని 39 వ ఉచితంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ డకో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి తదనంతరం వారు మాట్లాడుతూ, కాలని వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అహ్మద్,షేక్ సల్మాన్,మహమ్మద్ షఫీ, మహమ్మద్ మోహిన్,కావాలి గణేష్,గంట శివారెడ్డి,పృథ్వీ,దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి,మరియు బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు,మరియు కాలని వాసులు పాల్గొన్నారు.




# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి
## ::: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ మే 16(వాయిస్ టుడే ) : నిన్న కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పైన 3 రూపాయలు చొప్పున పెంచడాన్ని నిరసిస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయం నుండి ఆటో ట్రాలీని తాడుతో లాగుతూ నిరసన తెలియజేసి అనంతరం చివరి బస్ స్టాప్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దురదృష్టి లేకపోవడం వల్లనే నేడు దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని, గత పది సంవత్సరాల నుండి బ్యారెల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా పెట్రోల్ కంపెనీలు లాభాలు అర్జించి నేడు రెండు నెలలోనే నష్టాలు పేరుతో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం తుగ్లక్ చర్యని వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరడం జరిగింది. అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి మోడీ రష్యా నుండి చమురు కనుగోలును తగ్గించడం వల్లే ఈ సమస్య ప్రధాన కారణమని, మోడీ తన స్నేహితుడైన ఆదానిని రక్షించడానికి దేశ విదేశాంగ విధానాన్ని, దౌత్య నీతిని ట్రంప్ కు దాసోహమై దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చమరు బారెల్ ధర బిజెపి ప్రభుత్వంతో పోల్చుకుంటే ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ హయాంలో పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువ ఉండేదని కానీ బిజెపి ప్రజల కోసం చేస్తున్నానని చెప్పి పెట్రోల్ డీజిల్ ధరలను 100 రేట్లు పెంచడం వెనకాల మోడీ బిజెపి ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ల కోసమే పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు తిరుగుబాటు చేయకుండా మతము, జై శ్రీరామ్ పేరుతో చేసే రాజకీయాలు ఎల్లప్పుడు పనిచేయవని అదే జైశ్రీరామ్ పేరుతోటి ప్రభుత్వం నష్టాలను భరించి ప్రజలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి నాయకత్వం వహించగా మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, శ్రీనివాస్ చారి నాయకులు గుర్రప్ప, శ్రీనివాస్, రవి, ముసలయ్య, ఇమామ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యం?

**పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం...**

**ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలి...**

**సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు...**

**పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై నిరసన...**




సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): పొదుపుమంత్రం తో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ, గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. 'మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి.. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి... తగ్గించాలి..' అని నినాదాలు చేశారు. బీవీ.రాఘవులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మరోమారు పెంచిందనీ, గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా, సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు. ఇప్పటికే ధరలు పెరిగిపోయి అనేక పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థిలో ఉందని చెప్పారు. ఇరాన్- అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపుమంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష? వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకుముందు పొదుపు చర్యలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. యూరియాను మానేయండి, విదేశీ ప్రయాణాలు ఆపండి, బంగారం కొనకండి, ఆఫీసులకు వెళ్లకుండా వర్క్‌ఫ్రమ్ వర్క్ చేయండి అనటం సరిగాదనీ, అవన్నీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఏం కావాలని ప్రశ్నించారు. ఉత్పత్తి దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. యుద్ధంలో చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శించారు. హార్మూజ్‌పై అమెరికా దిగ్బంధనం విరమించుకునేలా కేంద్రం ఒత్తిడి తేవాలని కోరారు. యుద్ధ నివారణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలని సూచించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. గ్యాస్ ధరలు పెరగడం వల్ల హోటళ్లలో టిఫిన్లు, భోజనం ధరలు పెరిగాయనీ, అనేక హాస్టళ్లు మూతపడ్డాయని తెలిపారు. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగే ప్రమాదముందని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్ సెక్రటరీగా పి.రామన్ సింగ్



సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతిని): భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్ సెక్రటరీగా(ఆఫీస్) పి.రామన్ సింగ్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వహక సభ్యులను ప్రకటించింది. ఇందులో భాగంగా బిజెపి మోర్చ సీనియర్ నాయకులు రామన్ సింగ్ ను ఆఫీస్ స్టేట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ, ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ కు కుటుంబ సభ్యులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు.



# కైతలాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పాదయాత్ర.. స్థానిక సమస్యలపై బండి రమేష్ ఆరా

కూకట్‌పల్లి :మే 16(వాయిస్ టుడే) : కైతలాపూర్ డివిజన్‌లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంజయ్య నగర్, శ్రీహరి నగర్, ప్రగతి నగర్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంజయ్య నగర్‌లో పార్కుల అభివృద్ధి, తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్ అవసరం, రోడ్లపై అక్రమ పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు, ముఖ్యంగా యువత పార్కులు మరియు వీధుల్లో గంజాయి, మద్యం విక్రయాల కారణంగా శాంతిభద్రతల సమస్యలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. పవన్ నగర్‌లో పార్క్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు చిన్నారుల కోసం చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీహరి నగర్‌లో రోడ్డు మధ్యలో వాహనాలు నిలిపివేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రగతి నగర్ నుంచి వసుంధర వైపు వెళ్లే మార్గంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, నాలాపై ర్యాంప్ నిర్మించాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన బండి రమేష్, అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసి త్వరలోనే అన్ని సమస్యలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, తుమ్ వేణు, కర్క పెంటయ్య, సురేష్ యాదవ్, ప్రకాష్, మొయిన్, తూము మనోజ్, సలీం, శంకర్, సుశీల్ యాదవ్, బాలరాజ్, అక్బర్, మహేష్ తదితర స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ వర్గానికి న్యాయం చేయాలి

**తెలంగాణ విద్యా వంతుల వేదిక...**




సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ముదిరాజ్, ముత్తరాసి, తెనుగోళ్లు వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారని తెలంగాణ విద్యా సంతుల వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఐదు దశాబ్దాలపాటు ముదిరాజ్ సామాజిక వర్గం తీవ్ర అంచివేత, విస్మరణకు గురైందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడైన పోలీసు కిష్టయ్య బలిదానాన్ని ప్రభుత్వాలు గుర్తించలేదని విమర్శించారు.కులాలవారీ జనాభా లెక్కల విశ్లేషణలో ముదిరాజ్ వర్గం వెనుకబాటుతనం అధికారికంగా బయటపడిందన్నారు. పాలనలో, ఎన్నికల టికెట్ల కేటాయింపులో, నామినేటెడ్ పోస్టుల భర్తీలో ముదిరాజ్ వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ ప్రయోజనాలు కూడా ముదిరాజ్ ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని, విద్యారంగంలో డ్రాపవుట్ల శాతం అధికంగా ఉందని తెలిపారు. మత్స్యరంగంలో ఆదాయాలు తగ్గిపోవడంతో అనేక కుటుంబాలు దినసరి కూలీలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. సమ్మిళిత వెనకబాటుతనం సూచికలో రాష్ట్ర స్థాయి 81గా ఉండగా, ముదిరాజ్ వర్గం 94 పాయింట్లతో అత్యంత వెనుకబడిన వర్గంగా నమోదైందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.4 లక్షలు ఉండగా, ముదిరాజ్ ప్రజల తలసరి ఆదాయం రూ.1 లక్షలోపే ఉందని వెల్లడించారు.రాష్ట్ర ఖజానాకు ముదిరాజ్ ప్రజలు 8 పైసలు ఆదాయంగా సమకూరుస్తున్నప్పటికీ, ప్రభుత్వ ఖర్చులో వారికి 3 పైసలు కూడా అందడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీ-డీ నుంచి బీసీ-ఏ రిజర్వేషన్ మార్పు హామీ ఇప్పటివరకు అమలుకాలేదని, సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చిన రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సిపిసి సర్వే ప్రకారం ముదిరాజ్ వర్గం సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా పరంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల కంటే కూడా వెనుకబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 7.4 శాతం ఉన్న ముదిరాజ్ ప్రజల వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మే 26న ముదిరాజ్ సింహావిలోకనం సదస్సు

"ముదిరాజ్ సింహావిలోకనం" పేరుతో రాష్ట్రస్థాయి సమాలోచన సదస్సును ఈ నెల 26న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని గ్రాండ్ లాన్స్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్, పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సోషియల్ ఫిలాసఫర్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ టీ. చిరంజీవులు, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ శివ కేశవులు ముదిరాజ్ పాల్గొంటారు.ఈ సందర్భంగా పిట్టల రవీందర్ రచించిన "ముదిరాజ్ ముఖచిత్రం" పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు.సదస్సుకు ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా, డాక్టర్ జూలు నాగేశ్వర్ ముదిరాజ్, డాక్టర్ కావలి చెన్నయ్య ముదిరాజ్ కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే కృష్ణ కిషోర్ ముదిరాజ్, పూల నాగరాజు, పిట్ల కిరణ్ ముదిరాజ్, డి.కె. మల్హర్ కార్యక్రమ ఏర్పాట్లలో పాల్గొంటున్నారు.



# కూకట్ పల్లి సుమిత్రానగర్‌లో గంజాయి గుట్టురట్టు

**2.2 కిలోల డ్రై గంజాయి స్వాధీనం -- ఆరుగురు అరెస్ట్..**

**ఇద్దరు పెడ్లర్లు, నలుగురు వినియోగదారులు పోలీసుల అదుపులో....**

కూకట్ పల్లి; మే 16(వాయిస్‌టుడే) : సైబరాబాద్ కమిషనరేట్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమిత్రానగర్ ప్రాంతంలో గంజాయి అక్రమ వినియోగం మరియు విక్రయాలపై పోలీసులు నిర్వహించిన ప్రత్యేక దాడిలో ఆరుగురిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, శుక్రవారం 15న సుమిత్రానగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు మరియు వినియోగం జరుగుతున్నట్లు కూకట్‌పల్లి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పై అధికారుల అనుమతి తీసుకొని, పోలీసు బృందం పంచ సాక్షులు మరియు క్లూస్ టీమ్‌తో కలిసి ఆ ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించింది. దాడి సందర్భంగా మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఇద్దరు వ్యక్తులు గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు, మరో నలుగురు అక్కడ గంజాయి సేవిస్తున్నట్లు వెల్లడైంది. అరెస్టు చేసిన నిందితులు: మొహమ్మద్ సమీర్ (24) -- బేకరీ కార్మికుడు -- పెడ్లర్ ఇల్లూరి దీపక్ (24) -- మెకానిక్ -- పెడ్లర్ అగ్రహారపు గోపీ (22) -- వినియోగదారు నాను విష్ణు విజయాత్ (22) -- వినియోగదారు మాచ యోగేష్ (24) -- వినియోగదారు మద్దూరి శివ కుమార్ (24) -- వినియోగదారు. నిందితుల వద్ద నుండి మొత్తం 2 కిలోల 200 గ్రాముల డ్రై గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచగా, కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసింది. కూకట్‌పల్లి ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# చంచల్‌గూడా మహిళా జైలులో 'ములాకత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్' ప్రారంభం.. విచారణ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

హైదరాబాద్: మే 26(వాయిస్ టుడే) విచారణ ఖైదీలకు తక్షణ న్యాయ సహాయం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో తొలిసారిగా 'ములాకత్ లీగల్ ఎయిడ్ అండ్ హెల్ప్ డెస్క్'ను చంచల్‌గూడా మహిళా జైలులో ప్రారంభించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (సెషన్ డివిజన్) హైదరాబాద్ కార్యదర్శి పి. అరుణకుమారి ఆధ్వర్యంలో ఈ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి. అరుణకుమారి మాట్లాడుతూ, మహిళా జైలులో ఉన్న విచారణ ఖైదీలకు వెంటనే న్యాయ సహాయం అందించేందుకు ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖైదీల కుటుంబ సభ్యులు జైలు ములాఖత్‌కు వచ్చినప్పుడు ఉచిత న్యాయ సహాయం కోరితే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున న్యాయవాదిని నియమిస్తామని వెల్లడించారు. 'ములాకత్ లీగల్ ఎయిడ్ అండ్ హెల్ప్ డెస్క్' ఆదివారం మినహా ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. ఇందులో డిఫెన్స్ లాయర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జైలు సూపరింటెండెంట్, జైలర్, డిప్యూటీ జైలర్‌తో పాటు న్యాయవాదులు కొండూరు వినోద్ కుమార్, పి. శ్రీనివాస్ శర్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి నెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం



జూబ్లీహిల్స్ 15 మే వాయిస్ టుడే : రహమత్‌నగర్ చౌరస్తాలోని లైబ్రరీ వద్ద శ్రీ అన్నపూర్ణా దేవి అన్న సమర్పణ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా నిర్వహించే అన్న సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీరామనవమి, గణేష్ నిమజ్జనం, హనుమాన్ జయంతి, ఉగాది వంటి పండుగల సందర్భంగా ప్రజలకు ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కృష్ణమూర్తి గుప్తా, ఎం. శ్యాంరావు, జి. నటరాజ్ యాదవ్, బి. ఆంజనేయులు యాదవ్, బి. నాగార్జున గుప్తా, పి.వి. బ్రహ్మానందం గుప్తా, కె. ప్రభు గుప్తా, జి. సత్యనారాయణ గౌడ్, పి. చందర్ గౌడ్, ఎం. రాజు గుప్తా, రాజేష్ కుమార్ గాంధీ, నరేష్ జైన్, సుభాష్ అగర్వాల్, టి. శ్రీనివాస్, జి. మౌలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మారోజు వీరన్న వర్ధంతి సభలో బీసీ-బహుజన ఐక్యతకు పిలుపు

కూకట్‌పల్లి : మే 16(వాయిస్ టుడే) హైదరాబాద్‌లోని సుందరయ్య భవన్ దొడ్డి కొమురయ్య హాల్‌లో స్వర్గీయ కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతి సందర్భంగా కుల రాజ్యాధికార పార్టీల కూటమి ఆధ్వర్యంలో ఘన నివాళి సభ నిర్వహించారు. "జోహార్ మారోజు వీరన్న" నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది. బీసీ సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు, వివిధ కుల పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, పొలిట్‌బ్యూరో సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుల రాజ్యాధికార ఆవిర్భావ పార్టీల వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, ప్రొఫెసర్ వి.జి.ఆర్ నారగోని, సభాధ్యక్షులు ఎద్దు రాంచందర్, వడ్డేపల్లి రామకృష్ణ, కామ్రేడ్ పుల్లన్న, కామ్రేడ్ చారువాక, జాంబవ బెల్లి చంద్రశేఖర్, పర్వత సతీష్ కుమార్ పటేల్, చింతల వెంకట్ స్వామి, బత్తుల రామ్ నర్సయ్య పటేల్, దుబ్బ కోటి ఆంజనేయులు ముదిరాజ్, తలారి రాజు ముదిరాజ్, ముక్కా ప్రభాకర్, కొంగర నరహరి, గుత్తి రమ్య, వడ్డే ఎల్లన్న, అంబర్‌పేట్ శ్రీనివాస్ యాదవ్, భువనగిరి శ్రీనివాస్ నేత, అలిబిలి కుమారస్వామి, కుంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కులానికి ప్రత్యేక చరిత్ర, కృషి, సామాజిక ప్రాధాన్యం ఉన్నప్పటికీ విభజనల కారణంగా సామూహిక శక్తి తగ్గిపోతుందని పేర్కొన్నారు. కులాల వారిగా చైతన్యం పెంపొందించుకొని, పరస్పర గౌరవంతో ఐక్యంగా ముందుకు సాగితేనే రాజకీయ అధికారాన్ని సాధించగలమని అన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తమ ప్రతినిధులను తామే తయారు చేసుకొని, తమ సమస్యలకు తామే పరిష్కార మార్గాలు కనుగొనే స్థాయికి సమాజం ఎదగాల్సిన అవసరం ఉందని సూచించారు.




కులాల ఆధారంగా ఏర్పడిన పార్టీలు సమాఖ్యగా కలిసి పనిచేస్తే ఓటు శక్తి, రాజకీయ స్వరం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మున్నూరుకాపు రాజ్యాధికార పార్టీ గౌరవ అధ్యక్షులు, హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ధన్యవాదాలు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం

**జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి**

**తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) నాయకులు**

**హనుమకొండలో ఐజేయూ జిల్లా మహాసభ**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిఅన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుడా చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఆరోగ్య భద్రత,ఇండ్ల స్థలాలు,అక్రిడిటేషన్ తదితర అంశాల్లో తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కుడా పరిధిలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం అవసరమైన భూమిని గుర్తిస్తే అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. జర్నలిస్టులకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ ఐజేయూ అని, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బలమైన నిర్మాణం కలిగి ఉందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడేది టీయూడబ్ల్యూజే మాత్రమేనన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల పట్ల చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముందు విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు,కార్యవర్గ సభ్యులు పి.వేణుమాధవ్,కంకనాల సంతోష్,జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల వెంకటరమణ,పీవీ మదన్ మోహన్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్,కార్యదర్శి దుర్గాప్రసాద్,ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి. షఫి,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి,పిన్నా శివకుమార్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,ప్రధానకార్యదర్శి బొల్లారపు సదయ్య,కోశాధికారి బోల్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి

**చదువుతోపాటు కళలు, క్రీడలు,సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో ఆర్ట్,క్రాఫ్ట్,కల్చరల్ డే నిర్వహణ**



హనుమకొండ,వాయిస్ టుడే: విద్యార్థులు చదువుతోపాటు కళలు,క్రీడలు,సాంస్కృతిక రంగాల్లోనూ రాణించి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో "ఆర్ట్,క్రాఫ్ట్,కల్చరల్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థినులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్,క్రాఫ్ట్ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను,చిత్రలేఖనాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు రూపొందించిన కళాఖండాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి,సంప్రదాయాలు,కళలను ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ఆర్ట్,క్రాఫ్ట్ వస్తువులు ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కేజీబీవీల్లో ఆర్ట్,క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ అందించేందుకు వృత్తి నిపుణులైన ఇన్‌స్ట్రక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇది మంచి అవకాశమని చెప్పారు. విద్య అంటే కేవలం పుస్తకాలు చదివి మంచి మార్కులు,ర్యాంకులు సాధించడం మాత్రమే కాదని.. విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సంగీతం, నృత్యం వంటి కళల ద్వారా విద్యార్థుల మేధస్సు అభివృద్ధి చెందుతుందని శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఉపయోగంలో లేని వస్తువులను పునర్వినియోగం చేసి వినూత్న క్రాఫ్ట్ ఉత్పత్తులను తయారు చేయడం పట్ల విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం,ప్రకృతి పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలభవన్ విద్యార్థులు "ఏకదంతాయ వక్రతుండాయ" గీతానికి జయగిరి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్,ఎడ్యుకేషన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్,ఏఎంఓ డాక్టర్ మన్మోహన్,జీసీఈఓ సునీత,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను రిటర్న్స్ ఫైల్‌పై కీలక అప్డేట్..

ఆదాయపు పన్ను శాఖ 2025-26 కోసం ఐటీఆర్ ఫైలింగ్ ఎక్సెల్ ఆధారిత యుటిలిటీలను విడుదల చేసింది. ప్రస్తుతం ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫార్మ్‌లకు సంబంధించిన ఎక్సెల్ యుటిలిటీలు ఆదాయపు పన్ను ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఆదాయపు పన్ను శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి (అసెస్‌మెంట్ ఇయర్ 2026-27) సంబంధించిన ఐటీఆర్ ఫైలింగ్ కోసం ఎక్సెల్ ఆధారిత యుటిలిటీలను విడుదల చేసింది. ప్రస్తుతం ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫార్మ్‌లకు సంబంధించిన ఎక్సెల్ యుటిలిటీలు ఆదాయపు పన్ను ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చాయి. దీంతో అర్హత ఉన్న పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసే ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ ఎక్సెల్ యుటిలిటీలు ఆఫ్‌లైన్‌లో ఐటీఆర్ ఫైల్ చేసేందుకు ఉపయోగపడతాయి. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, మినహాయింపులు, ఇతర వివరాలను ఇందులో నమోదు చేసి, సమాచారం సరిచూసుకుని జేసన్ ఫైల్ రూపొందించుకోవచ్చు. అనంతరం ఆ ఫైల్‌ను ఆదాయపు పన్ను పోర్టల్‌లో అప్లోడ్ చేసి ఫైనల్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆన్‌లైన్ ఐటీఆర్ ఫైలింగ్ ప్రారంభం కాకపోవడంతో ఈ ఎక్సెల్ టూల్స్ ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతున్నాయి. దీంతో ఐటీఆర్-1 (సహజ్), ఐటీఆర్-4 (సుగమ్) దాఖలు చేయడానికి అర్హత ఉన్నవారు ఇప్పుడు ఈ ఎక్సెల్ ఆధారిత యుటిలిటీల ద్వారా తమ రిటర్నులు ఫైల్ చేయవచ్చు. అయితే ఆన్‌లైన్ ఫైలింగ్ సేవలు ఇంకా ప్రారంభం కాలేదని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. రాత్రంతా నిద్రపోయినా ఉదయం లేవగానే అలసటగా ఉందా? అయితే మీరు ఈ డేంజర్‌లో ఉన్నట్టే.. అమ్మో జాగ్రత్త.. వంటగదిలో ఈ 5 వస్తువులు ఎప్పటికీ అయిపోకూడదు.. వాస్తు ప్రకారం దరిద్రం చుట్టుముట్టే ప్రమాదం! ఐటీఆర్-1 లేదా సహజ్ ఫార్మ్‌ను భారతీయ నివాసితులు ఉపయోగించవచ్చు. వార్షిక ఆదాయం రూ.50 లక్షల వరకు ఉండాలి. జీతం, ఒక ఇల్లు ద్వారా వచ్చే ఆదాయం, వడ్డీ వంటి ఇతర ఆదాయాలు, సెక్షన్ 112ఏ కింద రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు, అలాగే రూ.5,000 వరకు వ్యవసాయ ఆదాయం ఉన్నవారు ఈ ఫార్మ్‌ను ఉపయోగించవచ్చు. పన్ను నిపుణుల సూచన ప్రకారం, జీతభత్యాలు పొందే ఉద్యోగులు తమ ఫీశీటీఎ-16 అందిన తర్వాతే ఐటీఆర్ ఫైల్ చేయడం మంచిది. సాధారణంగా సంస్థలు జూన్ 15లోపు ఫీశీటీఎ-16 జారీ చేస్తాయి. ఇందులో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఙణూ వివరాలు ఉంటాయి.



## ఘనంగా నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం

హైదరాబాద్, మే 16: అమావాస్య, శని జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్, కోటి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్క్ సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో శని హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు శని దేవుని ఆశీస్సులు కోరుతూ పలువురు భక్తులు పాల్గొనడంతో శని హోమం ప్రారంభమైంది. అనంతరం, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణరావు మధ్యాహ్నం 12:30 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులు, వాలంటీర్లు, మద్దతుదారులందరికీ ఎన్.ఆర్. లక్ష్మణరావు ధన్యవాదాలు తెలియజేశారు.



## 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వండి ::: కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన కెమిస్ట్స్

హైదరాబాద్,మే 16: ప్రజల ఆరోగ్యం, ఫార్మసీ వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే.తారకరామారావును శనివారం తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. కెమిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించే విధంగా చూడాలని వారు కేటీఆర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, వికాస్ అగర్వాల్, సతీష్ కుమార్, సుధీర్ గుప్తా, ఎం.సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్, తొడుపునూరి రాజు, పెండం కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మోతే శోభన్‌రెడ్డి



సికింద్రాబాద్, మే 16 (వాయిస్ టుడే ప్రతినిధి): : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సాధనలో కీలక పాత్ర పోషించిన తొలి దశ, మలిదశ ఉద్యమకారుల సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు, గౌరవ పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చర్య అని ఆయన అభినందించారు. ఈ మేరకు శనివారం తార్నాక డివిజన్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను అధికారికంగా గుర్తించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం ఉద్యమకారులకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేయగా, మరికొందరు పోలీసు కేసులు, జైలు జీవితం, శారీరక--మానసిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అలాంటి ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, వారి సేవల ప్రామాణికత నిర్ధారణ, సంక్షేమ చర్యల రూపకల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జీఓ ఆర్టీ నం.679 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ--విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్‌తో పాటు మోతే శోభన్ రెడ్డి నియమితులయ్యారు. ఉద్యమకారులను గుర్తించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, అర్హులైన వారికి గౌరవం, సంక్షేమ సదుపాయాలు కల్పించే దిశగా కమిటీ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు మోతే శోభన్ రెడ్డి తెలిపారు.

## వెండిపై సంచలన నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం

భారత్‌లో వెండి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. వెండి బార్లు, ముడి వెండి దిగుమతులను 'ఫ్రీ' కేటగిరీ నుంచి 'రిస్ట్రిక్టెడ్' జాబితాలోకి మారుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. దేశంలో పెరుగుతున్న దిగుమతుల భారాన్ని తగ్గించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వెండి దిగుమతులపై నిఘా పెంచేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తాజాగా కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం.. వెండి బార్లు, పూర్తిగా తయారవ్వని ముడి వెండి, పొడి రూపంలో ఉన్న వెండిని విదేశాల నుంచి తీసుకురావాలంటే ఇకపై ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇప్పటివరకు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా స్వేచ్ఛగా వీటిని దిగుమతి చేసుకునే అవకాశం ఉండేది. కానీ తాజా ఆదేశాలతో వ్యాపారులు విధిగా ప్రభుత్వ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డీజీఎఫ్‌టీ అధికారిక గెజిట్ ద్వారా ఈ విషయాలను వెల్లడించింది. కేవలం వెండి మాత్రమే కాకుండా, పసిడి దిగుమతుల నిబంధనలను కూడా ప్రభుత్వం కఠినతరం చేసింది.